## కలెక్టరేట్ సుందరీకరణకు చర్యలు..

**కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి - జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** కలెక్టరేట్ సుందరీకరణ కు చర్యలు తీసుకుంటామని, అదే విధంగా అన్ని శాఖల కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ, డ్వామా, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, డిఆర్డిఎ, సిపిఓ, ఎలక్షన్ సెల్, జిల్లా పంచాయతీ కార్యాలయం, డ్వామా కార్యాలయాలతో పాటు సునయన ఆడిటోరియాన్ని మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ నాగేశ్వరరావుతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..భోజనం చేసిన ప్లేట్లు, కాఫీ కప్పులు కార్యాలయ పరిసరాల్లోనే పడేసి చెత్తా చెదారం తో అపరిశుభ్రంగా ఉన్నాయని,వెంటనే శుభ్రంచేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. కార్యాలయాలను,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోకపోతే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.. వ్యర్థాలనిర్వహణకు చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ ఆవరణలో పాతబడి, పనికిరాని వాహనాలను వెంటనే డిస్పోస్‌చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కారిడార్లలో వేలాడుతున్న విద్యుత్ తీగలను, ఇంటర్నెట్ వైర్లను ఒక పైప్ లైన్ లో అమర్చాలని కలెక్టర్ సూచించారు. భవనాలు మొత్తం వాటర్ ప్రూపింగ్ చేయిస్తామని, స్లాబ్స్ కూడా మరమ్మతులు చేయిస్తామన్నారు..అన్ని ఫ్లోర్లలో కారిడార్ లు మరమ్మతులు చేసి ఆధునీకరిస్తామన్నారు.. వాష్ రూమ్స్ మరమ్మతులు చేయించి బాగు చేస్తామని, ఆ తర్వాత వాటిని శుభ్రంగా నిర్వహణ చేసే బాధ్యత అధికారుల మీద ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. కారిడార్లు, రూముల్లో ముందు భాగాన పెయింటింగ్ చేయిస్తామన్నారు.. సునయన ఆడిటోరియంలో సీటింగ్,లైటింగ్ తదితర అంశాలకు ..

2లో

# ఘణంగా రంజాన్..!

**మసీదుల్లో రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలు ముస్లింలకు నాయకుల శుభాకాంక్షలు**

**పరోపకారానికి, సహృద్భావానికి, సహనానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లాలోని ప్రతి మసీదు లోనూ, దర్గా లోనూ, ఈద్గాల లోను రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు . రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మసీదులన్నీ కొత్త కళను సంతరించుకున్నాయి. ఇక రంజాన్ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులకు ముస్లిం మత పెద్దలు, రాజకీయ నాయకులు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.**





**కర్నూలు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** రంజాన్ ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సోదర భావం, సహృద్భావం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన స్ఫూర్తితో ఈద్-ఉల్-ఫితర్ పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. అల్లా దీవెనలతో సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. మత సామరస్యాన్ని, లౌకిక వాదాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముస్లింలకు ప్రభుత్వం విద్య, ఉపాధితో పాటు పలు రంగాల్లో ఆసరా అందిస్తూ భరోసాగా నిలిచిందన్నారు. ముస్లింల జీవితాల్లో గుణాత్మక మార్పు కోసం అమలు చేస్తున్న ఎన్నో పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా సందడి నెల కొంది. రంజాన్ పర్వదిన వేడు కులును భక్తి శ్రద్ధలతో నిర్వహి ంచారు. శుక్రవారం నెలవంక కనిపించడంతో శనివారం పండుగ నిర్వహించారు. రంజా న్ పర్వదినం సందర్భంగా ఈద్గాల్లో ముస్లింలు ప్రార్ధనలు చేపట్టారు. ముస్లింలు ప్రార్థనా మందిరాల వద్దకు భారీ సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. ముస్లిం సోదరులకు ఏపీ, తెలంగాణ గవర్నర్‌లు, జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్, సీఎం కేసీఆర్, ప్రతిపక్ష నేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ సహా పలువురు ప్రముఖులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజలందరు.. సంతోషంగా ఉండాలి

**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ప్రజలందరు సంతోషంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టిజి భరత్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఆయన ముస్లీం సోదరులతో కలసి కర్నూలు నగర ంలోని సంతోష్ నగర్, కొత్త ఈద్గాలో ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరు ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈకార్య క్రమంలో ముస్లీం పెద్దలు, సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఈద్గా, స్మశాన వాటికకు.. స్థలం కేటాయిస్తాం

**- రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు పీఠాధిపతి హామీ**



**మంత్రాలయం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో ఉన్న ముస్లిం సోదరులకు ఈద్గా నిర్మాణానికి,స్మశాన వాటికకు స్థలం కేటాయిస్తామని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శనివారం హామీ ఇచ్చారు.పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఆశీర్వాదం తీసుకున్నారు.పీఠాధిపతి ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ముస్లిం సోదరులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. అదేవిధంగా ముస్లిం సోదరులను పీఠాధిపతి ఫల, పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## భారీ వర్షానికి.. నేలకూలిన వరి పైరు

**అవుకు,ఏప్రిల్22,ప్రభాతవార్త:** అవుకు మండలంలో శుక్రవారం రాత్రి,శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వరిపంట నేలరాలింది.అవుకు మండలంలో ఖరీఫ్ సీజన్ కింద రైతులు 2,212హెక్టార్లల్లో వరిపంటను సాగు చేయడం జరిగింది.అయితే శుక్రవారం రాత్రి,శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలకు వరిపంట నేలరాలి తడిచి ముద్దయిపోయింది.అకాల వర్షాల కారణంగా రైతులు భారీగా నష్టపోతున్నారు. రైతులు తమకు జరిగిన నష్టాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారు.అలాగే రైతులు అకాల వర్షాల కారణంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## సామాజిక మార్పుకు.. మార్గదర్శకుడు.. బసవేశ్వరుడు..!

**- వీరశైవులను ఆద్యుడు.. బసవడు..**
**- నేడు 890వ బసవ జయంతి..**



**కోసిగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** "బ్రాహ్మణ వైదిక సంప్రదాయంలో ప్రవేశించిన దారాచారాలకు వ్యతిరేకంగా పోరాడి, దోపిడికిగురైన వ్యక్తుల అభ్యున్నతికి పాటుపడిన బసవేశ్వరుడు నిజమైన మానవతావాది.. శివుడు ఒక్కడే పరమాత్మ అని, అన్నిజీవులు, నిర్జీవులు పరమాత్మతో సమానంగా విలువైనవని బోధించిన అభ్యుదయవాది".. బసవేశ్వరుడు హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో ఒకరు. ఈయనను బసవన్న, బసవుడు అని విశ్వగురు అని పేర్లతో పిలుస్తారు.. ముఖ్యంగా సమాజంలో కుల వ్యవస్థను వర్ణబేధాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది.. అంతేకాక లింగాయత ధర్మం స్థాపించిన స్థాపకుడు.. కర్ణాటక రాష్ట్రంలోని బాగేవాడికి చెందిన మాదిరాజు, మాదాంబలకు 1134వ సంవత్సరం వైశాఖ శుక్ల తదియ నాడు బసవేశ్వరుడు జన్మించారు.. చిన్నతనంలోనే శైవపురాణ గాథలను అవగతం చేసుకున్న బసవేశ్వరుడుకి కర్మకాండపై విశ్వాసం పోయింది.. దీంతో తనకు ఉపనయనం చేయ నిశ్చయించిన తల్లిదండ్రులను వదిలి కూడలసంఘం అనే పుణ్యక్షేత్రంకు చేరుకుని అక్కడే సంగమేశ్వరుణ్ని నిష్టతో ధ్యానించాడు.. దేవుడు అతనికి కలలో కనిపించి అభయమిచ్చాడని దేవుడు ఆనతి మేరకు మంగళవాడ కళ్యాణపురం చేరుకుంటాడు.. ఇతడు 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించిన బిజ్జలుని కొలువులో చేరి అతని భాండాగారానికి ప్రధాన అధికారయై భండారి బసవుడుగా ఖ్యాతినొందాడు..సామర్థ్యంనకు, నిజాయితీ తోడు కాగా భక్త బంగారి బిజ్జలుని ప్రధానామాత్యుడిగా పదవిని అందుకున్నాడు.. ఒకవైపు రాజ్యపాలనతో ప్రధాన భూమిక నిర్వహిస్తూ బసవన్న వచన సాహిత్యంతో ప్రజలందరినీ కులమతాలకతీతంగా ఏకం చేసారు.. బసవేశ్వరుడి బోధనలలోని సమదృష్టి ఎందరినో ఆకర్షించింది.. వీరశైవ మతానికి తిరిగి పట్టం కట్టిన బసవేశ్వరుని ఖ్యాతి కర్ణాటక ఎల్లలు దాగి ఆంధ్రదేశంలోనూ వ్యాప్తి చెందింది.. ప్రతిరోజు లక్షా తొంబై ఆరువేలు మంది జంగంలకు మృష్టాన్నములతో(భోజనసదుపాయాలు) అర్పించి అనంతరం తాను భుజించేవాడట.. బసవడు తన ఉపదేశాలు ప్రజలకు అందుబాటులో ఉండే రీతిగా వచనాలు రాశాడు. వాటిలో సూక్ష్మమైన తత్త్వం

2లో

## మాకు పేరు పెట్టడం కాదు.. నువ్వే పెద్ద బోకేష్ నాయుడు..!

**- నీకు దమ్ముంటే మా కుటుంబంపై చేసిన ఆరోపణలను నిరూపించు మేము రాజకీయ సన్యాసం చేస్తాము..**
**- నారా లోకేష్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి**



**ఆదోని, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** యువగళం అనే పిచ్చిగళం పేరుతో ఆదోనిలో నీ చిత్తూరు బ్యాచ్‌ని వేసుకుని నీ పాదయాత్రలో నిరసన తెలిపిన వారిని కొట్టుకుంటూ అసభ్యపదజాలంతో తిట్టుకుంటూ వెళ్లిన నువ్వు సభలో మాపై.. మా కుటుంబంపై..రాబిన్ శర్మ స్క్రిప్ట్ పెట్టుకుని మాకే క్లాష్ ప్రసాద్ అనే పేరు పెడతావా..నువ్వు లోకేష్ నాయుడు కాదు..బోకేష్ నాయుడువి.. అంటూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డి విరుచుకుపడ్డారు. శనివారం తన స్వగృహంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సాయి,తనయుడు జయమనోజ్ రెడ్డిలు ఈ మేరకు నారా లోకేష్ యువగళం బహిరంగ సభలో తమపై అనుచిత వ్యాఖ్యలు, అసత్య ఆరోపణలు చేశాడని లోకేష్ మాటలపై మండిపడ్డారు. పాదయాత్ర అంటే అర్థం తెలుసా నీకు.. ప్రజలు ఏ సమస్యల్లో ఉన్నారో అడుగడగునా వారి సమస్యలు వింటూ.. తెలుసుకుంటూ వారితో మమేకమై ఉండాలని నీ పాదయాత్ర పరుగు పందెంలా పరుగెడుతూ ఎప్పుడు టెంటులోకి పోదామా..? తినితొంగొందామా.. అనేలా ఉందని ప్రజలే నవ్వుకుంటున్నారన్నారు.నీ పిచ్చియాత్రకు జనం రాక..జనం లేకున్నందుకు.. నీకు పిచ్చిపట్టి బహిరంగ సభలో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతావా..? సర్వేనం. 352గురించి మాట్లాడావే నీ బహిరంగ సభలో నీ పక్కన ఉన్న వాళ్లు మీ ప్రభుత్వంలో కబ్జా చేస్తే..మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ సర్వే నం.352 లో గల 350మందికిపైగా మేము సెటిల్‌మెంట్‌లు చేశామన్నారు. భూకబ్జాలు, దందాలు,సెటిల్‌మెంట్లు అన్నావు కదా..ఆదోనిలో ఎక్కడైనా ఏ స్థలం.. పొలంలోనైనా..అక్రమంగా మా పేరు మీద ఉన్న బోర్డులు చూశావా..? బాధితులు నీ దగ్గర ఉంటే పిలుచుకుని రా.. అన్నారు. సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో వాటాలు ఉన్నాయా మాకు.. నువ్వేమైనా తెచ్చిచ్చావా..మాకు..,ఏపి ఎన్‌జిఓలను బెదిరించి వైకాపా కార్యాలయం కట్టామా..?ఏపి ఎన్‌జిఓలు ఎర్రిస్వామి అనే అతనికి ఆ స్థలం లీజుకు ఇచ్చారని సందేహం ఉంటే వాళ్ల దగ్గరకు వెళ్లి సవివరంగా తెలుసుకో..నీ చెవికి పట్టిన తుప్పు వదలగొడతారన్నారు. కర్ణాటక మద్యం మేము అమ్మిస్తు న్నామా.. పుట్టుకతోనే మాది సంపన్న కుటుంబం తరతరాలుగా భూస్వాములం అంత దిగజార్చి బ్రతకాల్సినంత అవసరం..కర్మ మాకు పట్టలేదన్నారు. నీకు..నీ తండ్రి చంద్రబాబుకు దమ్ము,ధైర్యం ఉంటే ఎన్‌టిఆర్‌ను వెన్నుపోటు పొడిచి లాక్కున్న తెదేపా పార్టీని నందమూరి కుటుంబానికి ఇచ్చి మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిలా సొంత పార్టీ పెట్టి పోటీకి రండి..మీకు అంత సత్తా ఉంటే..బరాబర్ చూసుకుందామని పత్రికా ముఖంగా సవాల్ విసురుతూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని మేము తప్పుచేసుంటే మీలాగే మాకు కూడా 23సీట్లు వస్తాయి నోటికి ఏదొస్తే అది మాట్లాడడం కాదు రాజకీయాల్లో ఇంట్లో ఆడవాళ్లపై ఆరోపణలు చేస్తారా.. మేము చేయలేమా..మా నాయకులు చెప్పిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఇప్పటికి మించిపోయింది లేదు మా ప్రాంతంలోనే ఉన్నావు కదా..నువ్వు చేసిన ఆరోపణలను నిరూపించు ఇప్పుడే రాజీనామా చేస్తామన్నారు. చేతకాకపోతే ఈపిచ్చిగళం యాత్ర దుకాణంతో మూటాముల్ల సర్దుకుని పప్పన్నం తిని నీ కొంపలో ఉండు పప్పునాయుడు అంటూ వ్యంగంగా వ్యాఖ్యానించారు. మున్సిపల్ చైర్మన్ బోయ శాంత,వైస్ చైర్మన్ నరసింహులు, చంద్రకాంత్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తిమ్మప్ప,కామవరం మహింద్రారెడ్డి,పట్టణ అధ్యక్షుడు దేవా, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టరు, ఎస్పీ



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో పలు ఈద్గాలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ కే రఘువీర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండుగ ఎంతో ప్రత్యేకమైందని నెలరోజులు కఠిన ఉపవాసాలు తరువాత జరుపుకునే ఈపండుగను ముస్లీంలు ఎంతో ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారన్నారు. ముఖ్యమైన ఐదు విధుల్లో నమాజ్, జకాత్, రోజాను త్రికరణ శుద్ధిగా అచరిస్తారని ఈ పవిత్ర మాసంలోనే పవిత్ర దివ్యఖురాన్ గ్రంధం అవిష్కృతమైందని పేర్కొన్నారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై జాతీయతకు, సంస్కృతికి, వికాసానికి దోహదం చేస్తున్నాయని ప్రతిపండుగ ఒక సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ అని నంద్యాల పట్టణం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దీవెనలు అందరిపై ఉండాలని, ముస్లీం సోదరులందరికి మరోసారి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.ముస్లీం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకొని శుభా కాంక్షలు తెలుపుకున్నారు. పోలీస్‌శాఖ అధ్వర్యంలో మసీదుల వద్ద, ఈద్గాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయగా మున్సిపల్ శాఖ అధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేశారు.

# వరుస అకాలం వర్షాలు అందోళనలో మిర్చి రైతులు..!

**: కల్లాల్లో తడిచిన మిర్చి**
**: నేలకు ఓరిగిన వరి**
**: పిడుగపాటు ముగ్గురికి గాయలు**



**కోవెలకుంట్ల ,ఏప్రిల్ 22,ప్రభాతవార్త** మండు వేసివిలో కూడా వర్షము కురువడము అంటే దీనినే కలికాలం అంటారు అకాలం వర్షాలతో మిర్చి రైతులు లబోదిబో అంటున్నారు. శుక్రవారము రిత్రి అనుకోకుండా కురిసిన వర్షానికి కల్లాలో అరబెట్టి మిర్చి తడిచి పోయింది.వర్షములో పాటు పిడుగు పడటముతో శివవరము గ్రామంలో పిడుగు పడటముతో ఇద్దరు మహిళలకు,ఒక పురుషుని గాయాలు అయ్యాయి. వివరాలోకి వెళ్లితే శుక్రవారము రాత్రి 11గంటల ప్రాంతములు అనుకోకుండా వర్షాము కురువడము జరిగింది. దీనితో లక్షల పెట్టుబడి పెట్టి సాగు చేసి పండించిన మిర్చి పంటను రైతులు కల్లాలోల అరబెట్టారు అయితే సహజమంగా వేసివి కాలంలో వర్షాలు పడవు. కాని అనుకోకుండా కురువడముతో మిర్చి రైతులు లబోదిబో అన్నారు.తెలిక పాటి వర్షము అయిని కూడా మిర్చి కుప్పలను కాపాడుకోవడానికి నానాతిప్పలు పడ్డారు. లక్షులు పెట్టుబడి పెట్టి పంటు పండిస్తే అకాల వర్షానికి రైతులు ఎంతో నష్టపోవాల్సి వచ్చింది. అలాగే అవుకు రిజర్వాయరు కింద సాగు చేసిన రబీ వరీ గాలి వాన భీవత్సమునకు వరి పైరు మొత్తం నేలకు ఒరిగింది.అలాగే అదే వ ం డ ల ం లో ని శివవరము గ్రామంలో పిడుగు ఒక టెంకాల చెట్టుపై పడట ముతో చెట్టు నేలకు కూలిపోయింది.అయితే అక్కడే నిద్రిస్తున్న ఇద్దరు మహిళలకు, ఒక పురుఎషునికి పిడుగ షాక్ తగలడముతో గాయలు కావడముతో జరిగింది.దీనితో వారి అసుప త్రికి తరలించారు. అదే పిడుగు చెట్టుపై కాకుండ వారు నిద్రిస్తున్న మంచముపై పడి ఉంటే ముగ్గురి ప్రాణాలు గాలిలో కలిసి పోయేవని స్థానికలు అంటున్నారు.గత నెలలో కూడా అకాల వర్షాలు కురువడముతో కోట్లల్లో మిర్చి రైతులు నష్ట పోయారు దీనిని మరువక ముందే తిరిగి శుక్రవారము కూడా తెలిక పాటి వర్షము కురువడముతో రైతులు భయాందోళనకు గురి అయ్యారు. మొత్తం మీద వరుస అకాలం వర్షాలతో రైతులు అందోళనచెందుతున్నారు. అరుబయట పంటలను అరబెట్టాలంటే భయం భయంతో అల్లాడు తున్నారు.

## పగిడ్యాల మండలంలో వడగండ్ల వర్షం..!

**పగిడ్యాల, ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో శనివారం సాయంత్రం వడగండ్లతో కూడిన వర్షం కురిసింది. అకాలవర్షం కురువడంతో రైతులు పంటనూర్పిడిచేసి అరబెట్టిన మొక్కజొన్న, వరిపంట తడిసిపోవడంతో రైతులు అందోళన చెందుతున్నారు. ఊహించనివిదంగా వడగండ్లతో వర్షం కురిసింది. మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, అంజనేయనగర్, పగిడ్యాల, లక్ష్మాపురం గ్రామాల్లో వడగండ్ల వర్షం కురిసింది. మండుతున్న ఎండలకు ఇంటినుంచి బయటకురావడానికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వర్షంపడితే చల్లబడుతుందనీ భావించిన ప్రజలు అకాలంగా వడగడ్ల వర్షం కురిసింది. దీంతో కొందరికి సంతోషంకాగా మరికొందరికి ఖేదంగా మారింది. 20నిముషాలసేపు వడగండ్లతో కూడిన వర్షం కురిసివెంటనే బంద్‌కావడంతో సడిసిపోయిన పంటలపై కప్పింన తాట్‌ఫారాలను తొలగించి అరబెట్టారు. వర్షం బంద్‌కావడంతో రైతులు ఒక్కసారిగా ఊపిరిపీల్చుకున్నారు.



## ఆర్థికంగా క్లిష్టమైన పరిస్థితులు ఉన్నటప్పటికీ ప్రాజెక్టుల పట్ల సిఎం సానుకూలం

: రాష్ట్ర నీటిపారుదల శాఖ ఈఎన్సీ నారాయణరెడ్డి

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ ,22 ప్రభాతవార్త :** ఆర్థికంగా క్లిష్టమైన పరిస్థితులు ఉన్నటప్పటికీ కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రాజెక్టుల పట్ల సానుకూల ద ృక్పథంతో ముందుకు సాగుతున్నారని రాష్ట్ర నీటిపారుదల శాఖ ఈఎన్సీ నారాయణరెడ్డి అన్నారు. జూపాడు బంగా్ల మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యూలేటర్ వద్ద ఎస్‌ఆర్‌బిసి కాల్వ నుండి అవుక్



టన్నల్ వరకు రూ.1061.70 కోట్ల రూపాయల వ్యవయంతో జరుగుతున్న ఆధునీకరణ పనులను శనివారం ఈఎన్సీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన 0.8 కిలో మీటర్ నుండి 5.6 కిలోమీటర్ వరకు ఎస్‌ఆర్‌బిసి కాల్వ లైనింగ్ పనులను పరిశీలించారు. అదే విధంగా 10 కిలోమీటర్‌లో జరుగుతున్న పనులను కూడా పరిశీలించిన ఆయన సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన కాల్వ లైనింగ్ పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పోతిపాడు హెడ్‌రెగ్యూటర్ ఆదునీకరణ పనులపై ముఖ్యమంత్రి నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమిస్తామన్నారు. ఇప్పటి వరకు 17 శాతం ఆధునీకరణ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు ఇటీవల ప్రభుత్వం 698 కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు మంజూరు చేసిందన్నారు. దీంతో త్వరలో రాయలసీమ ఎత్తిపోతల పనులు పున:ప్రారంభం కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఈ కభీర్‌భాష, ఎస్ఈ రాంగోపాల్, ఈఈ మనోహర్‌రాజు, డిఈ నాగేంద్రకుమార్, రమేష్ బాబుజీ, ఎఈలు విష్ణువర్ధన్ రెడ్డి, తిమ్మారెడ్డి, పిఎన్సీ కంపెనీ పిఎం శ్రీనివాసులు, రమేష్, వివేకానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ సుందరీకరణకు చర్యలు..

(మొదటి పేజీ తరువాయి ) :

సంబంధించి ఆధునీకరణ పనులను చేపడతామన్నారు..కార్యాలయ ఆవరణలో ల్యాండ్ స్కేపింగ్, పార్కులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు..కలెక్టరేట్ లో ఉన్న కార్యాలయాల్లో టూ వీలర్లు, ఫోర్ వీలర్స్ ఎంత మందికి ఉన్నాయో వివరాలు సేకరించి, తదనుగుణంగా విడి విడిగా పార్కింగ్ ఏర్పాట్లు చేయడానికి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను ఆదేశించారు.కలెక్టరేట్ లోపలకు వచ్చే ఆటోలను గేటు వద్దనే నియంత్రించేలా చర్యలు చేపట్టాలన్నారు.కలెక్టరేట్లో ఉన్న లిఫ్ట్ ను తయారు చేయించాలని, వికలాంగుల శాఖ కార్యాలయంలో ఉన్న ర్యాంపును బాగు చేయించాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక మార్పుకు.. మార్గదర్శకుడు.. బసవేశ్వరుడు..!

(మొదటి పేజీ తరువాయి ) :

సులువుగా బోధపడేది.. సాహిత్య పరంగా కూడా బసవేశ్వరుని వచనాలకు చక్కని గౌరవం లభించింది.. ఈయన మొత్తం 64 లక్షల వచనాలు కూర్చినట్లు ప్రతీతి..కానీ నేడు కొన్ని వేలు వచనాలు మాత్రమే మనకు లభ్యమైనాయి..

బసవేశ్వరుడు బోధించిన సంప్రదాయమే అనంతర కాలంలో లింగాయత ధర్మంగా స్థిరపడింది.. పాల్కురికి సోమనాధుడు తెలుగులో బసవపురాణం కావ్యంగా రచించారు.. వైధిక కర్మలంటే చిన్నతనం నుంచే బసవేశ్వరుడికి పడేదికాదు.. శివుడే సర్వేశ్వరుడని, శివుడిని మించిన వాడు లేడన్న విశ్వాసంతో శివతత్వ ప్రచారానికి పూనుకున్నాడు.. అలా లింగాయత మతానికి బీజాలు వేశాడు.. శివుడంటే ఒక కనిపించని మహాశక్తి అని విగ్రహారాధనను వ్యతిరేకించాడు.. కాయమే(దేహమే) కైలాసమని చాటి శ్రమజీవులకు అత్యంత గౌరవం తీసుకువచ్చారు.. బసవేశ్వరుని దివ్య జీవితగాథను పాల్కురికి సోమనాధుడు రచించిన బసవపురాణంల తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధమయింది.. బసవన్న విప్లవ వీరుడు కారల్ మార్స్ కన్న ముందే సమానత్వం కోసం పోరాటం చేసాడని గ్రంధాలలో చెప్పబడింది.. 1257లో తన 15వ ఏటా ఉద్యోగంలో చేరినట్లు పురాణం తెలుపుతున్నది.. బిజ్జలుడు బసవేశ్వరుడిని సకల నియోగాధ్యక్షునిగా చేసినట్లు సోమనాధుడు తన గ్రంథంలో రాసాడు.. రాజకీయంగా ఈ ఉద్యోగం బసవేశ్వరుడికి వీరశైవ మత వ్యాప్తికి చాలా తోడ్పడింది..

## విద్యార్థి దశ మహోన్నతమైంది

- పాఠశాల ఉత్సవ కార్యక్రమం విజయవంతం




**కోడుమూరు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** విద్యార్థులకు విద్యార్థి దశ ఎంతో మహోన్నతమైనదని కోడుమూరు ఎస్.ఐ ఎ.పి శ్రీనివాసులు ఉద్బోదించారు. స్థానిక శ్రీవెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో ఉత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలను ఎస్.ఐతో పాటు పాఠశాల డైరెక్టర్లు ఎం. రవిప్రకాష్,రామక్రిష్ణ,టెలిఫోన్ రాముడులు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎస్.ఐ శ్రీనావాసులు మాట్లాడుతూ విద్యార్థులకు ముందుగా క్రమ శిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని, క్రమ శిక్షణలేనిదే విద్యను అభ్యషించలేరన్నారు. అంతే గాక విద్యార్థులకు చదువుతో పాటు,క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు వారికి మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. అలాగే విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలని,దేశభక్తి అంటే బార్డర్‌లో ఉండే సైనికులు ఒక్కరే కాదని,ప్రతి ఒక్కరూ తమ విధులను భాద్యతగా తీసుకొని విధులను నిర్వహిస్తే దేశభక్తిని చాటుకున్నవారౌతారన్నారు.

**అబ్బురపర్చిన సాంస్కృతిక కార్యక్రమాలు :** పాఠశాల వార్సికోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రేక్షలను ఎంతో అబు ్బరపర్చాయి. పాఠశాలలోని విద్యార్థినీ,విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతో స్పూర్థితో అలరించారు. విద్యార్థులు అలరించిన ఆట,పాటలను చూసి చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. అనంతరం ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంశాపత్రాలు,బోదించిన అధ్యాపకులకు జ్ఞాపికలను పాఠశాల యాజమాన్యం అందజేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.ఇ మానస,శిరిష,స్థానిక ఆయా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం కె.క్రిష్ణయ్య, లక్ష్మన్న, సురేంద్ర,మహేష్,శ్రీనివాసులు,రిటైర్డు బ్యాంకు క్యాషియర్ ఎం.లింగన్న,అధ్యాపక బృందం ప్రియాంక,శ్రావిణి, శివమణి,లత,మమత, ఖాజాబి,మహేంద్ర, రాధిక,వరలక్ష్మీ, పెద్దయ్య,ప్రేమరాజ్,సలహాదారులు కొణిదెల సుజాతలు పాల్గొన్నారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న రచ్చుమర్రి గ్రామస్తులు

**మంత్రాలయం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామస్తులు శనివారం టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ తిక్కారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో చేరారు.తిక్కారెడ్డి వీరిని టిడిపి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.గ్రామంలోని ఒకటవ వార్డుకు చెందిన ఈరప్ప, ఉరుకుందు, ఉసేని,అయ్యప్ప తదితరులతో పాటు సుమారు పది కుటుంబాలు పార్టీలోకి చేరాయి. టిడిపి పార్టీలోకి చేరిన కుటుంబాలకు,వారి సభ్యులకు ఎల్లప్పుడూ అన్నివిధాలా అండగా ఉంటామని తిక్కారెడ్డి,యువజన నాయకులు దివాకర్‌రెడ్డి హామీ యిచ్చారు.



## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**బేతంచెర్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** ఇస్లాం ప్రవక్త మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గాన నెలరోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు శనివారం భక్తిశ్రద్దలతో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు.పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా మండల ఖాజీ నూర్ అహమ్మద్ పట్టణ సమీపంలోని కొలుములపల్లె రహదారిలో ఉన్న ఈద్గా వద్ద రంజాన్‌మాస పవిత్రతను,మహమ్మద్ ప్రవక్త మార్గాలను వివరించారు.అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. సీఐ ప్రీతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ శివశంకర్ నాయక్ మండలంలోని వివిధ గ్రామాలతోపాటు పట్టణంలోని ఈద్గాల వద్ద బందోబస్తు నిర్వహిస్తూ ముస్లిం సోదరులకు రంజాన్ శుంభాకాంక్షలు తెలిపారు.అలాగే ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు,అధికారులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**బనగానపల్లె,ఏప్రిల్22,ప్రభాతవార్త:** బనగానపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కోవెలకుంట్ల మండలం,సంజామల మండలం,బనగానపల్లె మండలం,అవుకు మండలంలోని అంగన్‌వాడీ ఆయాలు,అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరమ్మ తెలిపారు.బనగానపల్లె మండలంలోని అంగన్‌వాడీ ఆయా-1,అంగన్‌వాడీ కార్యకర్త-1,కోవెలకుంట్ల మండలంలో అంగన్‌వాడీ ఆయాలు-2,సంజామల మండలంలో అంగన్‌వాడీ ఆయా-1,కొలిమిగుండ్ల మండలంలో అంగన్‌వాడీ ఆయాలు-2,అవుకు మండలంలోని అంగన్‌వాడీ ఆయా-1,అంగన్‌వాడీ కార్యకర్త-1 పోస్టులకు అర్హులైన స్త్రీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలియజేశారు.అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు అభ్యర్థులు తప్పనిసరిగా 10వ తరగతి పాసై ఉండాలని,వయస్సు 21 నుండి 35 సంవత్సరాలలోపు ఉండాలని,తప్పనిసరిగా వివాహితురాలై,స్థానిక నివాసురాలై ఉండాలని ఆమె తెలిపారు.అంగన్‌వాడీ ఆయా పోస్టులకు అభ్యర్థులు 7వ తరగతి పాసై వయస్సు 21 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని వివాహితురాలై,స్థానిక నివాసురాలై ఉండాలని ఆమె తెలియజేశారు.

## లక్ష్మిదేవి భౌతికకాయానికి నివాళులర్పించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్,ఏప్రిల్22,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని చిన్నరాజుపాలెం గ్రామానికి చెందిన పోతుగంటి గోవిందు సతీమణి లక్ష్మిదేవి(46)గుండెపోటుతో శనివారం మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి గ్రామానికి చేరుకుని లక్ష్మిదేవి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## యువగళం కాదు ప్రజాగళాన్ని విజయవంతం చేయండి



**పత్తికొండ,ఏప్రిల్22,ప్రభాతవార్త:** యువగళం పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పత్తికొండ టీడీపీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి నినాదాలు చేశారు.యువగళం కాదు ఇది ప్రజాగళమని టీడీపీ నాయకులు రామనాయుడు,అశోక్ కుమార్,తిరుపాల్,గుడిసె నరసింహుడు,ఉచ్చురప్ప,హోసురు ఆంజనేయులు,యువనాయకుడు మునినాయుడులు అన్నారు. యువగళం పాదయాత్రను ప్రజలు,రైతులు, కార్మికులు, కర్షకులు, యువతి, యువకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కులసంఘాలు, జర్నలిస్టులు యువగళం పాదయాత్ర విజయం కోసం అందరి సహాయ సహకారాలతో యువగళం పాదయాత్ర కొనసాగుతుందన్నారు.రాబోయే రోజుల్లో టీడీపీ అధికారం చేపడుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు సింగం శ్రీనివాసులు,మీరా హుస్సేన్,రంగప్ప,తిక్కల రమేష్, హరిబాబు,సురేంద్ర,చక్రినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ జయప్రదం చేయండి



**పత్తికొండ,ఏప్రిల్22,ప్రభాతవార్త:** వాల్మీకులు సంకల్ప దీక్షను జయప్రదం చేయాలని వీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మద్దురు సుభాష్ చంద్రబోస్,రాష్ట్ర కార్యదర్శి ఆస్పరి నరేంద్ర,జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు దీక్షను జయప్రదం చేయాలని వాల్మీకులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీలో చేర్చాలని వాల్మీకి సోదరులందరూ వాల్మీకుల డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నియోజకవర్గంలో ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.పత్తికొండ నియోజకవర్గ కేంద్రంలో పత్తికొండ వాల్మీకి రామాలయ ఆలయంలో వాల్మీకులు సంకల్ప దీక్ష కరపత్రాలను విడుదల చేశారు.మార్చి 24వ తేది అసెంబ్లీలో వాల్మీకులను ఎస్టీలో చేర్చాలని తీర్మానం చేశారు.మే 31వ తేదిన ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద వాల్మీకుల సంకల్ప దీక్షను జయప్రదం చేసేందుకు వాల్మీకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి రామాలయ కమిటీ చైర్మన్ శివశంకర్ నాయుడు,ఎద్దులదొడ్డి జయరాముడు,చక్రాల రామనాయుడు,ఆస్పరి రామచంద్ర,సుధాకర్,శ్రీను,వెంకటేశ్వర్లు,మద్దన్న పాల్గొన్నారు.

## బీజేపీతో జతకట్టే పార్టీలను సాగనంపుదాం

**బేతంచెర్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** దేశంలో ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీతో జతకట్టే రాజకీయ పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఇంటికి సాగనంపుదామని సీపీఎం నాయకులు యల్లయ్య,ఈశ్వరయ్య,వై.బి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాల పై సీపీఎం నిర్వహిస్తున్న ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని పాతపేట,శ్రీనగర్ కాలనీ,ఎన్‌జీవోస్ కాలనీ,సంజీవనగర్,హనుమాన్‌నగర్‌లతోపాటు పలు కాలనీల్లో ప్రచార భేరి పాదయాత్ర కొనసాగించారు.ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది.బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు,విదేశీ సంస్థలకు దేశ సంపదను కట్టబెడుతుందని,మతోన్మాదాన్ని రెచ్చగొట్టి లౌకికతత్వాన్ని దెబ్బతీస్తూ అట్టడుగు వర్గాల పై దాడులు చేయిస్తుందని వారు ఆందోళన వ ్యక్తం చేశారు.అలాగే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాజధాని నిర్మాణానికి,పోలవరం నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు.గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ హయాంలో రూ.410లు ఉంటే నేడు అది రూ.1200లకు చేరుకుందని ఇలాంటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని దానితో జతకట్టే పార్టీలను ఇంటికి సాగనంపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటరమణ,రాజబాబు,పలువురు సీపీఎం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివవరంలో పిడుగుపాటుకు గురై పలువురికి గాయాలు




**అవుకు,ఏప్రిల్22,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని శివవరం గ్రామంలో శు క్రవారం రాత్రి కురిసిన వర్షాలకు టెంకాయ చెట్టు పై పిడుగు పడడం జరిగింది.ఆ పిడుగు ప్రభావానికి ఇద్దరు మహిళలు,ఒక పురుషునికి షాక్ తగిలింది.బాధితులను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స జరుపుతున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.

## సినీఫక్కీలో మత్తుమందు చల్లి వేరుశెనగ బస్తాలు అపహరణ

: పెంపుడు కుక్క పరిస్థితి విషమం

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ ,22 ప్రభాతవార్త :** సీని ఫక్కీలో రైతుపై మందుచల్లి పొలంలోని వేరుశెనగ (బుడ్డలు) బస్తాలు అపహరించుకుని పోయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన పోలీసు స్టేషన్‌కు కూత దూరంలో జరగడం గమనార్హం. మండలంలోని తంగడంచ గ్రామానికి చెందిన రైతు మేదరి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. పోలీసుస్టేషన్ సమీపంలోని చర్చి ఎదురుగా వున్న పొలంలో వేరుశెనగ కాయలు (బుడ్డలు) ఆరబెట్టుకున్నారు. తన పెంపుడు కుక్కతోపాటు గురువారం రాత్రి బుడ్డల కుప్ప వద్ద నిద్రిస్తుండగా ముందుగా కుక్క అరవకుండా విషం కల్పిన ఆహారాన్ని వేయడంతో ఆ ఆహారం తిన్న కుక్క అస్వస్థతకు గురైందన్నారు. గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు తనపై మత్తుమందు చల్లడంతో అపస్మారకస్థిలోకి వెళ్లడం జరిగిందన్నారు. ఆ తరావాత అక్కడ ఏమి జరుగుతుందదో తనకు తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు దాదాపుగా 8 బస్తాల బుడ్డలను సంచుల్లో నింపుకుని పరారైయారన్నారు. శుక్రవారం ఉదయం బుడ్డల కుప్పపై వేసిన టార్ఫాలిన్ పట్టాలను తీసిచూడగా బుడ్డలు అపహరణకు గురైయనట్లు తెలిసింది. పెంపుడు కుక్కపై విషప్రయోగం జరగడంతో కుక్క పరిస్థితి విషమంగా వుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో దొంగతనాల ఇటీవల అధికమవుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురువుతున్నారు. శుక్రవారం తూడిచెర్ల గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ మోటర్లకు అమర్చిన తీగలను కత్తిరించి అపహరించుకుని ముగ్గురు వ్యక్తులు పరాయిపోతుండంగా వారని రైతులు వెంబడించి పట్టుకుని దేహశుద్ది చేసి పోలీసులకు అప్పగించారు. మండలంలో అధికమైన దొంగతనాలు పోలీసులు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఈరన్నస్వామివారి రాజగోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**కౌతాళం, ఏప్రిల్22, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ రాజగోపురం నిర్మాణం కోసం శనివారం పులివెందుల(కడప)కు చెందిన భక్తులు మోటా రఘు అండ్ మోటాశ్వేత దంపతులు రూ.1,00,111 విరాళంగా అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు స్వామివారి దర్శనం కల్పించి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్‌ను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ స్వామివారి ఆలయ అభివృద్ధికి ముమ్ముందు కూడా అందజేస్తామన్నారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు మహాదేవస్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీని గద్దె దించాలి

**మిడుతూరు, ఏప్రిల్22, ప్రభాతవార్త ;** రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీ పార్టీని కేంద్రంలో అధికారం నుంచి గద్దె దించాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రమైన మిడుతూరులో సీపీఎం పార్టీ మండల కన్వీనర్ ఓబులేష్ అధ్యక్షతన ప్రచారభేరీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గతంలో ఎన్నికల కోసం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకహోదా, విభజన హామీలు అమలు చేస్తామని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ధరలను అదుపులో పెట్టి నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని చెప్పి తొమ్మిది సంవత్సరాలైనా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం విడతలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యం క్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ, శుజ్ఞానం, జయరాముడు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అత్మీయ సమావేశం



**కర్నూలు విద్య, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య కర్నూలు జిల్లా శాఖ అధ్వర్యంలో కరూ ్నలు జిల్లా నన్నూరు నందు గల రాగమయూరి గ్రీన్ హిల్స్‌నందు శ్రీ సరస్వతీ అమ్మవారి దేవస్థానంలో బ్రహ్మణ సమాఖ్య అత్మీయ సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా ఏపీ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అద్యక్షులు ఎన్ వెంకటరామరాజు పాల్గొని ఉపన్యాసించారు. బ్రహ్మణులంతా ఐక్యంగా సమస ్యల పరిష్కారం కొరకు కృషిచేయాలని, బ్రహ్మణులంతా ఏకతాటిగా సమస్యల కొరకు పోరాడాలని ఆయన పిలుపునిచా ్చరు. రాష్ట్రంలో బ్రహ్మణ సమస్యలపై నిరంతరం మా సంస్థ పోరాటం చేస్తుందని అందుకే మీ అందరి సహకారం కావాలన్నారు. కార్య క్రమంలో రాష్ట్ర రాజకీయ వ్యవహారా కమిటీ కన్వీనర్ పసుపుల మురళీ కృష్ణ, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పవన్‌కుమార్ శర్మ, స్థానిక బ్రాహ్మణ నాయకులు కాలి ప్రసాద్, హనుమంతరావు, కార్యవర్గ సభ ్యలు యోగేంద్రనాధ్ పాల్గొన్నారు.

## లోపించిన పారిశుద్ధ్యం

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**హాలహర్వి,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బల్లూరు గ్రామంలో పారిశుద్ధ్యం లోపం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా రోడ్లపై మురికినీరు ప్రవహిస్తుండడంతో రోడ్లన్నీ బురదమయంగా ఉన్నాయి. రోడ్లపై తిరగాలన్నా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురికినీరు రోడ్లపైనే నిల్వ ఉంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. పారిశుద్ధ్యం లోపం వల్ల దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పారిశుద్ధ్యం లోపం వల్ల రాత్రిపూట విపరీతమైన దోమలతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు నిర్మించాలని పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## చంద్రబాబుపై దాడి పిరికిపంద చర్య



**నంద్యాల,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** ఆదిమూలపు సురేష్ రాష్ట్ర మంత్రినా లేక వీధి రౌడినా చంద్రబాబుపై దాడి పిరికిపందల చర్య అని టి.డి.పి.బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బి.గోవిందునాయుడు మండిపడ్డారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఆదిమూలపు సురేష్ పోలీసులను అడ్డం పెట్టుకొని మా ఆది నాయకుడు నారా చంద్రబాబునాయుడుపై రాళ్ళ దాడికి పాల్పడ్డావు దీంతో ఎన్‌ఎస్‌జి అధికారికి సైతం గాయాలు అయ్యాయని, మానాయకుడు కనుసైగ చేస్తే నీవుగాని నీబచ్చాగాళ్ళు కాని అక్కడి నుండి పోలేరని, శాంతి భద్రతలకు టిడిపి ఇస్తున్న ప్రాధాన్యత అది. దీనిని అలుసుగా తీసుకుంటే పప్పులో కాలేసినట్లేనని, బాబుపై దాడులకు పాల్పడిని వారిపై రాష్ట్ర డిజీపి తగిన చర్యలు తీసుకోవాలని, చంద్రబాబుకు, నారాలోకేష్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి సి.యం.జగన్‌మోహన్‌రెడ్డి జీర్ణించుకోలేక ఇలాంటి సంఘటలను ప్రోత్సాహిస్తున్నాడని ఆయన మండి పడ్డారు. 2024లో అధికారం చేపట్టడం ఖాయమని అప్పుడు చూపిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుండుపల్లి హారిబాబు, ఎస్టీ సెల్ నాయకులు స్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐను కలిసిన ఏపివిబిఎస్ జిల్లా అధ్యక్షులు అర్జున్



**హొళగుంద,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** హొళగుంద మండల ఎస్ఐగా నూతనంగా భాద్యతలు చేపట్టిన వి శ్రీనివాసులును శనివారం ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం(ఏపి విబిఎస్) జిల్లా అధ్యక్షులు అర్జున్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో సన్మానించారు. అలాగే ఈ నెల 24న ఎల్లార్తి గ్రామంలో ప్రారంభమయ్యే క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా ఎస్ఐ వి శ్రీనివాసులును ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాల్మీకి సీనియర్ నాయకులు ఎల్లార్తి తిమ్మప్ప, ఏపి విబిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పెద్దహ్యాట బికె వీరేష్,మండల అధ్యక్షులు దిడ్డి తిక్కస్వామి,పెద్దహ్యాట శ్రీరంగ,కోగిలతోట రంగన్న,నాగరాజు, రారాయి సిద్దూ,ఐకల్ మల్లికార్జున,కృష్ణ,వెంకటేష్, రాజు,పులి, మల్లయ్య, నాగరాజు,మల్లయ్య,అమ్రేష్,ఎల్లార్తి మహేష్,నాగేష్.వాల్మీకి కుల భాందవులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కన్నా..రక్తదానం గొప్పది..!



**కర్నూలు రూరల్,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** అన్ని దానాల్లో కన్నా..రక్తదానం గొప్పదని..ఎరుకల వంశీ అన్నారు. శనివారం ఎరుకల వంశీ జన్మదినం సందర్బంగా నగరంలోని బి క్యాంపు డాక్టర్స్ కాలనీలో యువకులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎరుకల వంశీ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదినం పురస్కరించుకుని యువత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళలు ఎక్కువగా రక్తహీనతతో భాదపడుతుంటారని ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వారవుతామన్నారు. కావున ప్రతిఒక్కరు రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 50మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల బబ్లు,పిక్కిలి ఎమలేష్,గణేష్,వేణు,ఎల్లు,అఫ్రిద్,హుస్సేన్,చిన్ను,పవన్,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాను సాగనంపుదాం



**కొత్తపల్లి,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపుదాం అని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం మండల పరిధిలోని శివపురం గ్రామంలో నియోజకవర్గం టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి అధికార పార్టీ చేస్తున్న ఆగడాలను, పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను వివరిస్తు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని 2024లో చంద్రబాబునాయుడును సి.యం చేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జడ్.వెంకటరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ లింగస్వామి, తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి ప్రశాంతరెడ్డి, మల్లికార్జున, బుచ్చిరెడ్డి, చాంద్‌బాషా, మోహానాచారి, చిన్నయ్యగౌడు, మోహాన్‌యాదవ్, శివారెడ్డి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పదవ తరగతి మూల్యాంకనం

**కర్నూలు విద్య, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** కర్నూలు మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం నాల్గవరోజు మొత్తం 100127 పేపర్స్ దిద్దడం జరిగింది. శనివారం 31,646 కరెక్షన్స్ చేశారు. అన్ని సబ్జెక్టులలో సరిపోయినంత మంది సహాయ ఎగ్జామినర్స్ వచ్చారు. మూల్యాంకనం క్యాంపు ఈనెల 26వ తేది వరకు జరుగుతుందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి మూల్యాంకన క్యాంపును పర ్యవేక్షించారు. ప్రశాంతంగా దిద్దుడు కార్యక్రమం జరుగుతున్నట్లు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు డిఇఒ తెలిపారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి మెరుగులు



**నంద్యాల విద్య,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** పట్టణంలోని పున్నాపురం కాలనీలో గత కొన్ని ఏళ్ళ క్రితం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించారు. కాని ఆ విగ్రహం చుట్టు పిచ్చి మొక్కలు పెరిగి విగ్రహం చెత్త చెదారం మధ్య వుండడంతో శనివారం ఎపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహాన్‌రావు, పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య శుభ్రం చేసేందుకు నడుము బిగించారు. మే నెల 21న రాజీవ్‌గాంధీ వర్ధంతి సమయానికి అంతా కీళ్లున్ చేసి విగ్రహానికి మెరుగులు దిద్దే కార్యక్రమం శనివారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి ఊకొట్టువాసు, జిల్లా కోశాధికారి ఎస్.వై.డి.ప్రసాద్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ లెనిన్‌కు ఘన నివాళీలు

**నందికొట్కూరు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ 153వ జయంతి మరియు సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం పార్టీ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురష్కారించుకొని పటేల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి జెండావిష్కరణ చేశారు.ఈ సంధర్భంగా పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి వై.నరసింహ్ములు, ఐ.ఎఫ్.టి.యు.ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం మాట్లాడుతు 1969లో సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసీ పార్టీ ఏర్పాటు చేసి నక్సల్ బరి వసంత మేఘ గర్జన ముందుకు తెచ్చిన క్రమం సరిగ్గా 54 ఏళ్ళుళ అయిందన్నారు. దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాదుల కార్పోరేట్ సంస్థలకుఅనుకూలంగా పరిపాలన కొనసాతున్నదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని కావునప కేంద్ర రాష్ట్రాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం కోశాధికారి ఎం.గోపాల్, జిల్లా నాయకులుయ ప్రేమరాజు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 200 కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణి

**నంద్యాల,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** ప్రతి వ్యక్తి రంజాన్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని తెలుగుదేశం మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలో 200 కుటుంబాలకు తోఫాను అందజేశారు. రంజాన్ పండుగలో భారతదేశంలో మతసామరస్యంవెల్లివిరుస్తుందని చెప్పడం అతిశయోక్తిఅన్నారు. ఇఫ్తార్ విందులలో ముస్లింలతో పాటు ఇతర మతస్తులు పాల్గొనడం మన దేశంలోనే చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రషీద్, ఖాజా, ఫారిద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**హాలహర్వి,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** మండలంలోని చింతకుంట,గూళ్యం,కామినహాల్ తదితర గ్రామాల్లో శనివారం ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం ఈద్గ దగ్గరకు వెళ్లి ముస్లింలు ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిఒక్కరు దైవభక్తిని అలవరచుకుంటే మనశ్శాంతి ఉంటుందని అలాగే ఎలాంటి దుష్టశక్తులు దరి చేరవన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చింతకుంట సర్పంచ్ సద్దాం హుస్సేన్,ముస్లిం మతపెద్దలు మస్తాన్‌వలి,అక్బర్ భాషా,జాఫర్ తదితరులున్నారు.

## ప్రేమకు,త్యాగానికి ప్రతీక రంజాన్ పండుగ



**హొళగుంద,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** ప్రేమకు,త్యాగానికి రంజాన్ పండుగ అని మతగురువులు మౌలానా హబీబుల్లా, షమీవుల్లాలు అన్నారు. శనివారం పవిత్ర రంజాన్ పండుగను మండలంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్దలతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. హొళగుందలోని పెద్దమసీదు నుంచి ముస్లిం సోదరులు ర్యాలీగా ఈద్గ వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు,దువా నిర్వహించారు. ఈ సందర్బంగా మతగురువులు అబీబుల్లా, షమీవుల్లాలు మాట్లాడుతూ రంజాన్ అంటే ఎంతో పవిత్రంగా భావించే ముస్లిం సోదరులు దానధర్మాలకు ప్రతీక అన్నారు. సంపాదించే దానిలో 2.5శాతం పేదలకు దానం చేయడాన్ని జకాత్ అంటారని తెలిపారు. ప్రతిఒక్కరు దానంగా ఇచ్చేదాన్ని ఫిత్ర అంటారన్నారు. రంజాన్ మాసంలో ఏ పుణ్యం చేసినా 70సార్లు చేసిన పుణ్యం కలుగుతుందని ఇది ఇస్లాం మత విశ్వాసమన్నారు. ఈ మాసంలో నెలరోజుల పాటు ఎంతో నియమ,నిష్టలతో కఠినంగా ఉపవాసదీక్షలు(రోజా) చేసి ప్రతిఒక్క పేదల ఆకలి దప్పుల విలువ తెలియజేసి మానవత్వాన్ని పెంపొందించడమే ఇస్లాం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఉపవాసం ఉంటూ,సుఖాలు వదిలేయడం,భాహ్య ప్రపంచానికి దూరంగా అంతర్గత,ఆధ్యాత్మిక ప్రపంచానికి దగ్గరగా చేరుకోవడం..భక్తితో ప్రతిఒక్కరు మంచి వైపు నడిచేలా చేయడమే రంజాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సహెరీ,ఇఫ్తార్,జకాత్,ఫిత్ర,ఎతికాఫ్ ఇలా ఎన్నో ప్రత్యేకతలు పవిత్ర రంజాన్ మాసం దిగ్విజయంగా ముగించుకుని ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటామన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా



**హొళగుంద,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో ఎల్లార్తి షేక్షావలి,షాషావలి దర్గా నిర్వాహకులు మల్లికార్జున రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సుఖసంతోషాలతో జరుపుకోవాలని తనవంతుగా రంజాన్ తోఫాను అందచేసినట్లు తెలిపారు. బియ్యం,బ్యాళ్లు,నూనె,చక్కెర తదితర సరుకులు అందించామని తెలిపారు. రంజాన్ పండుగ అంటే మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని వారన్నారు. రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ఉపవాసం ఉంటూ దీక్షలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. రంజాన్ తోఫాను అందచేయడంతో ముస్లిం సోదరులు దర్గా నిర్వాహకులు మల్లికార్జున,యూత్ లీడర్ లక్ష్మీకాంత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మహబూబ్ భాషా, షేక్షావలి,మహమ్మద్,సాబిర్ ఖాన్,సర్దార్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాటసాని ఓబుళరెడ్డి



**బనగానపల్లె,ఏప్రిల్22,ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసం ఈదుల్ ఫితర్ సందర్భంగా బనగానపల్లె పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ నూర్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు,వైసీపీ యువనాయకుడు కాటసాని ఓబుళరెడ్డి వెళ్లి తేనేటి విందును స్వీకరించారు.అనంతరం కాటసాని ఓబుళరెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులు కాటసాని ఓబుళరెడ్డిని శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అత్తార్ జాహీద్ హుస్సేన్,సైకిల్ షాప్ మహబూబ్ వలి,ఫిరోజ్,అత్తార్ అఖిల్ హుస్సేన్ మరియు సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**జూపాడుబంగా ్ల, ఏప్రిల్ ,22 ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండల వ్యాప్తంగా శనివారం ముస్లీమ్‌లు రంజాన్ వేడుకులు ఘనంగా జరుపుకున్నారు.40 రోజులు పాటు ఉపవాస ప్రార్థనలు చేసిన ముస్లీమ్‌లు పవిత్ర రంజాన్ సందర్భంగా కొత్త వస్త్రాలను ధరించి ఉదయం నుంచి మసీదులు, ఈద్గల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని తంగడంచ, జూపాడుబంగ్లా, తాటిపాడు, 80.బన్నూరు, తూడిచెర్ల, పారుమంచాల తదితర గ్రామాలోని మసీదులు మస్లీమ్‌ల ప్రార్థనలతో కళకళలాడాయి. ఒకరినొకరు ఆలింగనం చేసుకుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## ఘనంగా రంజాన్ వేడుకలు



**నందికొట్కూరు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** నెల రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్దలతో ఉపవాసాలు ఉండి అమవాస్య తరువాత నెలవంక కనిపించడంతో శనివారం రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం పట్టణంలోని ఈద్గా వద్ద మత పెద్దల ఆధ్వర్యంలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ నేత రబ్బానీ గ్రూప్స్ అధినేత అల్ హాజ్ హాజీ మాబుసాహెబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్లరబ్బానీ, కౌన్సిలర్ జాకీర్‌హుశ్శేన్ తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భంధోబస్తు నిర్వహించారు.

**శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు :** రంజాన్ పండుగను పురష్కారించుకొని ముస్లీం సోదరులకు పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, టి.డి.పి. నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## వెల్దుర్తి మండలంలో రంజాన్ వేడుకలు



**వెల్దుర్తి,ఏప్రిల్22,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.స్థానిక వెల్దుర్తి పట్టణంలోని ఈద్గా మస్‌జిద్,పట్టణ సమీపంలోని జాతీయరహదారి ప్రక్కన గల ఈద్గాలో పట్టణంలోని ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలు జరుపుకున్నారు.ఈద్‌ఉల్ ఫితర్ నమాజ్‌ను చిన్నారులను మొదలుకొని యువత,వృద్దుల దా కా అందరు ముస్లిం మతపెద్దలను అనుసరించి చదువుకున్నారు.జకాత్,ఫిత్రా,సదఖాను పండుగకు ముందే పేదలకు అందించారు.నమాజ్ అనంతరం ఒకరికి ఒకరు చేతులు కలుపుకోని ఆలింగనం చేసుకోని ఈద్‌ముబారక్ శుభాకంక్షలు అని చెప్పుకున్నారు.ముస్లిం సోదరులు మహమ్మద్‌ప్రవక్త అడుగుజాడల్లో నడవాలని గురువులు భోదించారు.కఠిన ఉపవాసదీక్షలు నియమనిష్టలకు ప్రతీక రంజాన్ అన్నారు.నిష్టతో అల్లాను వరం అడిగితే తప్పక తీరుతుందన్నారు.అందుకే ఈ మాసాన్ని వరాలమాసం అంటారన్నారు.అదేవిధంగా మండలంలోని రామళ్లకోట, పుల్లగుమ్మి, బుక్కాపురం, కలుగోట్ల, ఎల్.నగరం, గోవర్ధనగిరి,బొమ్మిరెడ్డిపల్లి,నర్సాపురం,బొమ్మిరెడ్డిపల్లి,నార్లాపురం తదితర గ్రామాలలోని ఈద్గాలలో ముస్లిం సోదరులునమాజ్‌లు చేసుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా జిల్లాతెదేపా నాయకులు బొమ్మనశివశంకర్‌రెడ్డిని ముస్లిం సోదరులు పూలమాల వేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన ముస్లింలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కర్నూలులో ఘనంగా రంజాన్ ఈద్



**కరూ ్నలు న్యూసిటి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో పండుగ సందర్భంగా ఎస్ డి పి ఐ నగర అధ్యక్షుడు అశ్వక్ హుస్సేన్ నగర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు పండుగను ఘనంగా జరుపుకోవాలని తెలుపుతూ ప్రతిఒక్కరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నగర ఎస్‌డిపిఐ కమిటీ సభ్యులు షెక్ అబ్దుల్లా షఫి అహ్మద్, జలీల్ అహ్మద్ పండుగ ముస్లీం సోదరులందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మండలంలోని కాకరవాడ, మాయలూరు, అల్లూరు, హరివరం, గోవిందపల్లె, ఉయ్యాలవాడ, ఇంజేడు తదితర గ్రామాల్లో శనివారం ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. ఉయ్యాలవాడలోని కుందూ నది ఒడ్డున ఉన్న ఈద్గాలో ముస్లీం సోదరులు, మత పెద్దలు పాల్గొని ప్రత్యేకంగా మహామ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర గురించి వివరించారు. ముస్లీంలు అరాధ్యదైవంగా భావించే ఖురాన్ రంజాన్ నెలలోనే అవతరించిందని ఖురాన్ గురించి తెలియజేశారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు ముగిశాయన్నారు. అనంతరం ముస్లీం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

## గోనెగండ్లలోని ఘనంగా రంజాన్ వేడుకలు



**గోనెగండ్ల ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న ముస్లిం సోదరులు భక్తిశ్రద్దలతో శనివారం రంజాన్ పండుగ వేడుకులు ఘనంగా జరుపుకున్నారు.ఈ రంజాన్ పండుగలో ముస్లిం పెద్దలు,పిల్లలు శనివారం ఉదయాన్నే భక్తిశ్రద్దలతో ఈద్గాల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేసుకున్నారు.ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు అలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మండల పరిధిలోని ఐరన్‌బండ,గోనెగండ్ల,పెద్దనేలటూరు, అలువాల,కులుమాల,పెద్దమరివీడు,చిన్నమరివీడు,హెచ్ కైరవాడి,వేముగోడు, కున్నూరు,నెరుడుపుల,ఎర్రబాడు,గంజహళ్ళి,బైలుప్పల గ్రామాల్లో రంజాన్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు.రంజాన్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ స ంఘటనలు జరగకుండా ఎస్‌ఐ తిమ్మారెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.ఈకార్యక్రమంలో గోనెగండ్ల ముస్లిం మత పెద్దలు,మండల ఖాజీలు కత్తీఫ్‌సా, జలీల్,ఎంపీపీ నసురుద్దీన్, మాజీ సర్పంచ్ రహంతుల్లా,డాక్టర్ ఉస్మాన్,మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ మన్సూర్,కారుమంచి షేక్ అహ్మద్,ఏపీయూడబ్ల్యుజే తాలూకా ఉపాధ్యక్షులు కట్టుబడి ఖలీల్,మండల అధ్యక్షులు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న మురళీమోహన్‌రెడ్డి..



**కోసిగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ముస్లీంలకు అత్యంత భక్తి సామరస్యమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని కోసిగిలోని ఈద్గా వద్ద చేస్తున్న రంజాన్ ప్రార్థనల్లో మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు తాను ఈ ప్రార్థనల్లో పాల్గొన్నట్లు చెప్పారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ముస్లీం సోదరులంతా సుమారు 30 రోజుల పాటు కఠోర దీక్షతో ఉపవాసం చేస్తూ ప్రార్ధనలు చేశారన్నారు..అల్లా కృపా కటాక్షములు కోసిగి మండలంపై, నాయకులపై ప్రజలపై ఉండాలని కోరారు.. వైఎస్సార్ ప్రభుత్వంలోనే ముస్లీంలకు పెద్దపీట వేయడం జరిగిందని, నియోజకవర్గంలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ముస్లీంల అభ్యున్నతికి కృషి చేయడం జరిగిందన్నారు.. అనంతరం ప్రవచనాలు వల్లించిన మతగురువు షాకీర్ మౌలానాను పూలమాలలో సన్మానించారు..అంతేకాక ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, హోలగుంద కోసిగయ్య, నూర్అహ్మద్, గౌస్‌ఖాన్, ముస్లీంల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు..

## ముస్లీం సోదరులకు ఈద్ ముబారక్

**ఆత్మకూరు ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణం ముస్లీం సోదరులకు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగను పురస్కరించుకొని సిపియం పార్టి ఆద్వర్యంలో నంద్యాల టర్నింగ్ రోడ్ లో ముస్లీం సోదరులకు ఆలింగనం చేసుకుంటు ఈద్ ముబారక్ తెలపడం జరిగింది. ఈ సందర్బంగా సిపియం పార్టి సీనియర్ నాయకులు ఏ. రాజశేఖర్,పట్టణ కార్యదర్శి ఏ. రణధర్ మాట్లాడుతూ ముస్లీంసోదరులు కఠోర ధీక్షతో 30 రోజుల పాటు ఉపవాసాలు ఉంటూ ఈ పండుగను ఘనంగా నిర్వహించుకుంటూన్నారు.కావున హిందు ముస్లీం భాయి భాయి మత సామరస్యం వర్ధిలాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టి నాయకులు పి. సుదాకర్,మాభాష,కలిముల్లా,బియస్ వలి భాస్కర్ మహమ్మద్ గోవిందు తదితరులు పాల్గోన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్

- ముస్లీం సోదరులు ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు





**కౌతాళం, ఏప్రిల్22, ప్రభాతవార్త ;** ముస్లీంలు పరమపవిత్రంగా భావించే రంజాన్ పండగను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. నెలరోజుల ఉపవాస దీక్ష పాటించి అల్లాహ అనుగ్రహాన్ని పొందిన ఆనందంలో ముస్లీం సోదరులు జరుపుకునే పండగ రంజాన్. ముస్లీంలు రంజాన్ పర్వదిన కొత్త దుస్తులు ధరించి ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్నేహితులు, బంధువులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా ముత్తాలి మాట్లాడుతూ పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, రంజాన్ మాసం నెలరోజుల ఉపవాసదీక్షను పాటించిన ముస్లీంలు రంజాన్ రోజున ఎంతో ప్రాముఖ్యతను ఇస్తారన్నారు. ప్రతిఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, ఆపదలో ఉన్న వారికి సాయం అందించాలని సూచించారు. ఈదుల్ ఫితర్ నమాజ్‌కు ముందు సంవత్సరం పొడవునా సంపాదించిన ఆదాయంలో కొంత భాగం పండగ రోజున అల్లా పేరిట (ఫిత్రా) దానం చేస్తే వారి భావితరాలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ ప్రార్థనల్లో ముస్లీం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ పండగ



**మిడుతూరు, ఏప్రిల్22, ప్రభాతవార్త ;** మిడుతూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లీంలు రంజాన్ పండగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ముస్లీంలు, పిల్లలు, పెద్దలు, ప్రార్థన స్థలమైన ఈద్గా వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కోడుమూరులో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**కోడుమూరు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలలో ముస్లీం సోదరలు శనివారం జరిగిన రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం పట్టణంలోని స్థానిక ఈద్గా దగ్గరకు ముస్లీం సోదరులు అంతా చేరుకొని భక్తి శ్రద్దలతో ప్రార్థనలను జరుపుకున్నారు. అనంతరం ముస్లీం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. అలాగే పట్టణ రహదారుల్లో కూడా ముస్లీం సోదరులు హిందువులతో కూడా ఒకరినొకరు ఈద్ ముబారక్ అంటూ అలింగనం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఆయా మసీదులు దగ్గర ముస్లీంల రాకల పోకలతో ఆ ప్రాంతాలు ఎంతో సందడిగా కనిపించాయి.



## ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు



**కోసిగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ధార్మిక చింతన నడుమ నెల రోజుల పాటు ఆచరించిన ఉపవాస దీక్షలను ముస్లీం సోదరులు విరమించారు..ముస్లీంలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ(ఈద్ ఉల్ ఫిత్తర్) వేడుకలను కోసిగిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు ఉదయం నుండే ఆయా మసీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. చిన్న, పెద్ద అనే తేడాలేకుండా ప్రతి ఒక్కరూ నూతన వస్త్రాలు ధరించి, సంప్రదాయబద్దంగా సుర్మాను కనుపాపల వద్ద పూసుకుని ఇంటి నుండి 'అల్లాహు అక్బర్ .. అల్లాహు అక్బర్ అంటూ తక్బీర్ చదువుకుంటూ ఉరుకుంద రోడ్డులో ఉన్న ఈద్గా వద్దకు వెళ్లి అత్యంత భక్తి శ్రద్దలతో నమాజ్ చేసారు. ముస్లీంల మత గురువైన షాకీర్ మౌలానా రంజాన్ పర్వదినంపై ప్రవచనాలు వల్లించాడు. అల్లాహ్ మానవాళికి ఇచ్చిన ఉపవాసాల ఆదేశాలతో సన్మార్గంలో నడిచి, దురాచారాలకు, దురాలోచనలకు స్వస్తి పలికి అల్లాహ్ అనుగ్రహం పొంది నరకాగ్ని నుంచి విముక్తి పొందాలని స్వర్గప్రాప్తికి అర్హులు కావాలన్నదే ఆ దేవుడి ఆకాంక్షగా ఉన్నదని వివరించారు.. అంతేకాక దానానికి, సహనానికి ఈ రంజాన్ ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయం చేసే వారిగా ఉండాలని, ఈ రంజాన్‌లో నిరుపేదలు కూడా ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వారికి వస్త్ర, దాన్య, నగదులను దానం చేయాలన్నారు. అలాగే నమాజ్ చేయడం వల్ల మనసు ప్రశాంతత కలుగుతుందని, దీంతో మోక్షం పొందడానికి అవకాశం ఉందన్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు, ముస్లీం పెద్దలు, ముస్లీం సోదరులు, ప్రజలు, పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో రంజాన్ పర్వదిన వేడుకలు




**మంత్రాలయం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** ముస్లిం సోదరుల పవిత్ర పర్వదినమైన రంజాన్ పర్వదిన వేడుకలను మండలంలోని ముస్లిం సోదరులు శనివారం భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు.ముఖ్యంగా మంత్రాలయం,చెట్నహళ్ళి,మాధవరం, రాంపురం,కాచాపురం,రచ్చుమర్రి,మాలపల్లి,సింగరాజనహళ్ళి,వగరూరు,వి.తిమ్మాపురం,బూదూరు,సూగూరు,చిలకలడోణ,కల్లుదేవకుంట తదితర గ్రామాల్లోని ముస్లిం సోదరులు ఈ వేడుకలను జరుపుకున్నారు.మంత్రాలయంలో పేష్ ఇమాం ఖాజా బందేనవాజ్ ఆధ్వర్యంలో తెల్లవారుజామున జామీయా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.అనంతరం అక్కడినుండి పురవీధుల గుండారాఘవేంద్ర సర్కిల్ మీదుగా ఈద్గా వరకు ర్యాలీగా వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.రంజాన్ పర్వదిన ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు.అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.రంజాన్ పర్వదినం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ శ్రీనివాసులు,ఎస్‌ఐ వేణుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు గాజుల భాష,సాబ్‌జాన్,నూర్ అహ్మద్,ఫకృద్దీన్, ఖాజాహుసేన్,నన్నేసాబ్,పింగాణి ఖాజా,సాబువలి,అక్బర్‌వలి, భాష,రఫి తదితరులు పాల్గొన్నారు.

## మైకిషన్ ఫౌండేషన్ అధ్వర్యంలో మజ్జిగ పంపిణి



**నంద్యాల విద్య, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మైకిషన్ ఫౌండేషన్ అధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని సాయిబాబానగర్‌లో మజ్జిగను పంపిణి చేశారు. రంజాన్ పండుగ పర్వదినం నేపథ్యంలో ఆ ప్రాంతంలో వెళ్లె ముస్లీం సోదరులకు, వాహనదారులకు, ప్రజలకు మజ్జిగను నిర్వాహకులు అందజేశారు. ఈసందర ్భంగా మజ్జిగ పంపిణి చేసిన దాత చాంద్‌బాష మాట్లాడుతూ రంజాన్ పండుగ పర్వదినాన్ని పురష్కరించుకొని ఇలాంటి సేవాకార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం చాటుతూ హిందూ ముస్లీ ం సోదరులకు మజ్జిగ పంపిణి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులోసేవా సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో మైకిషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సోమవరపు మహేశ్వరమ్మ, సొసైటి సభ్యులు, సోమవరపు మధు, బుజ్జి, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## బనగానపల్లెలో భక్తిశ్రద్దలతో రంజాన్ పండుగ వేడుకలు



**బనగానపల్లె,ఏప్రిల్22,ప్రభాతవార్త:** రంజాన్ పవిత్ర ఉపవాసాల మాసం ముగింపు రోజున శనివారం పట్టణంలోని అవుకు రోడ్డు ఎస్సార్బీసీ ఈద్గా మైదానంలో ఈదుల్ ఫితర్ పండుగను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలో వేలాది మంది ముస్లిం సోదరులు పాల్గొని రంజాన్ పండుగ పవిత్రతను చాటిచెప్పారు.మండలంలో రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ ప్రార్థనలలో మత గురువులు,మతపెద్దలు,ముత్తువలిలు రంజాన్ పండుగ యొక్క ప్రాముఖ్యతను గురించి,విశిష్టత గురించి బోధనలు చేశారు.అనంతరం ప్రతిఒక్క ముస్లిం సోదరుడు ఆలింగనాలతో రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# జోరుగా వరి కోతలు - 10వేల హెక్టార్లలో వరిపంట సాగు

**హాలహర్వి,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** వరుస తుఫానులతో ఆందోళన చెందుతున్న రైతన్నలు చేతికొచ్చిన పంటను దక్కించుకునేందుకు సమాయత్తమవుతున్నారు. హాలహర్వి మండలంలోని బాపురం,గూళ్యం, చింతకుంట,విరుపాపురం,నిట్రవట్టి తదితర గ్రామాల్లో ఎల్ఎల్సి కాలువ కింద వరి పంటలు సాగు చేశారు. తుఫాన్ల ప్రభావంతో అధిక వర్షాలు కురిస్తే పంట నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన చెందిన రైతులు ప్రస్తుతం తుఫానుల ప్రభావం లేకపోవడంతో మండలంలోని రైతులు జోరుగా వరిపంట కోతలు ప్రారంభించారు. ఎల్ఎల్సి కాలువ కింద దాదాపు 10వేల హెక్టార్లలో వరిపంటను సాగు చేశారు. కోసిన పంటలు సుమారు రెండు వారాల పాటు పనులపై ఉండాల్సి ఉండడంతో మళ్లీ ఏదైనా తుఫాన్ ముంచుకొచ్చి వర్షం పడితే ఆరుకాలాలు కష్టించి పండించిన పంట చేతికందదేమోనని రైతులు ఆందోళనతో ఉన్నారు. వరి కోత మిషన్‌కు ఎక్కువ ధర అయిన లెక్కచేయకుండానే వరి కోతలు కోస్తున్నారు. ప్రభుత్వం అందించిన వరి వివరాలు : ఈ ఏడాది మండలంలో ప్రభుత్వం అందించిన వరి సీడ్ విత్తనాలు కర్నూలు సోన,కావేరి సోన,రింగు సోన,ఆరున్నర తదితర వరి సీడ్‌ను ప్రభుత్వం అందించింది. ఈ ఏడాది వర్షాలు,కాలువలో నీరు సంవృద్ధిగా ఉండడంతో వరిపంట ఏపుగా పెరిగి అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉండేది. అయితే ఇటీవల వర్షాలు,ఈదురు గాలులకు వరి పంట నేలకొరిగింది. దీంతో దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండ వరికి గిట్టుబాటు ధర కూడా లభించడం లేదని రైతులు వాపోతున్నారు. అకాల వర్షాలు కురిస్తే ఉన్న పంట కూడా చేతికి రాదని రైతులు యంత్రాల ద్వారా పంటను నూర్పిడి చేస్తూ బస్తాల్లో నిల్వ చేసుకుంటున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాళ్లు కామన్ రకం వరికి రూ.2040లు గ్రేడ్ ఏ,వరి రకంకు రూ.2060లు వరికి ఉంది. అయితే దళారుల బెడద వల్ల వరిధాన్యం రూ.1800లు నుంచి రూ.1900లు వరకు కొనుగోలు



చేస్తున్నారు. ఈ ధర పంటలకు పెట్టిన పెట్టుబడులకు కూడా సరిపోదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం వరికి మద్దతు ధర రూ.2500లు ప్రకటించాలని,మండలంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు నంద్యాల ప్రజల విజయం



**నంద్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** నంద్యాలలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కళాశాల, హాస్పటల్ నిర్మాణ పనులు ఏశక్తి అడ్డుకోలేదని ఇందుకు నిదర్శనమే సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నంద్యాల ప్రజల విజయమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు తెదేపా నాయకులు మెడికల్ కళాశాల పనులు అడ్డుకునేందుకు వెళ్లారని కానీ వారి కుట్రలు భగ్నమయ్యాయన్నారు. మెడికల్ కళాశాల, హాస్పటల్ నిర్మాణానికి సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఇందులో భాగంగా నిర్మాణం కోసం రూ.475 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. కళాశాల నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు పలుచోట్ల స్థలం కోసం అన్వేషించడం జరిగిందని ఎక్కడా స్థలం లేకపోవడంతో ఆర్ఎఆర్ఎస్‌కు చెందిన 50 ఎకరాల స్థలంలో మెడికల్ కళాశాల నిర్మాణానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు. కానీ ప్రతిపక్ష నేతలు నిర్మాణం చేపట్టరాదంటూ కుట్రలు పన్ని కోర్టులకు వెళ్లి అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. వచ్చే విద్యాసంవత్సరంలో 150 మెడికల్ అడ్మిషన్లు జరుపుకోవచ్చని ఎన్ఎంసి వారు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. నూతన సాంకేతిక విధానంలో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు చేపట్టి త్వరగతిన పూర్తిచేస్తామన్నారు. న్యాయమే గెలుస్తుందని ఇందుకు కృషిచేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి, అధికారులకు, న్యాయవాదులకు నంద్యాల ప్రజల తరుపున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈసమావేశంలో మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, అపోకౌడైరెక్టరు సుబ్బరాయుడు, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, రమణ, సాయిరాంరెడ్డి, రీతిష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## మంత్రి ఆదిమూలపు సురేష్ నిజమైన దళిత ద్రోహి - కాకరవాడ

**నందికొట్కూరు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** మంత్రి ఆదిమూలపు సురేష్ నిజమైన దళిత ద్రోహి అని టికెట్టు కోసం చేసే డ్రామాలు ఇక ఆపాలని నందికొట్కూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డా.కాకరవాడ చిన్న వెంకటస్వామి తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యర్రగొండపాలెంలో పర్యటిస్తుండగా మంత్రి ఓ వీధి రౌడిలా చొక్కా చింపుకొని నడి రోడ్డుపై చిందులు తొక్కుతు చంద్రబాబు కారుపై రాళ్ళు దాడికి పాల్పడడం సిగ్గుచేటని, దళితుడనని చెప్పుకునే మంత్రి దళితులపై జరుగుతున్న దాడులపై నోరు మెదపడంలేదన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబ తన కారు డ్రైవర్ దళిత సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేసినపుడు, అలాగే డాక్టర్ సధాకర్‌కు గుండు కొట్టించి అవమాన పరిచినపుడు, ప్రతి రోజు మీ ప్రభుత్వం దళితులపై దాడుల చేస్తున్న నీవు ఎందుకు మాట్లాడడంలేదని, నీవు అసలైన దళిత ద్రోహివని, సబ్‌ప్లాన్ నిధులు వేల కోట్లు పక్కదారి పట్టాయని, దళితుల కోసం చంద్రబాబు ప్రవేశ పెట్టిన పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేస్తుంటే నీకు దళితులు గుర్తుకు రాలేదా నీవు నిజమైన దళితుడవు అయితే మీ జగన్‌రెడ్డి దళితులకు చేస్తున్న ద్రోహాన్ని అడిగే దమ్ము నీకు వుందా అని ఆయన ప్రశ్నించారు. కళాశాలల ముసుగులో నీవు చేసిన అక్రమాలు ఎన్నో ఉన్నాయని, 2024లో జగన్‌మోహన్‌రెడ్డి నీకు టిక్కెట్ ఇవ్వడని తెలిసి ఉనికిని కాపాడుకోవడానికి జగన్ మెప్పు పొందడానికి వీధిరౌడిలా ప్రవరిస్తూ రాష్ట్రం నీజాగీర్‌లా 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుపై రాళ్ళు వేయిస్తు దళితులపై కపటప్రేమ ఒలకబోస్తున్నావు దీనిని ప్రజలు గమనిస్తున్నారని, 2024లో టి.డి.పి.అధికారం చేపట్టడం ఖాయమని దీనిని ఎవరు ఆపలేరని అప్పుడే దళితులకు న్యాయం జరుగుతుందని, ఇక ఆదిమూలపు సురేష్ దళితులపై చూపుతున్న కపటప్రేమ ఆపాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పాణ్యం వేణుగోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక వ్యక్తి మృతి



**బేతంచెర్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన ఎస్.చిన్న పాంషావలి(28)అనే వ్యక్తి కర్నూలులో చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం మృతి చెందాడు.వివరాల మేరకు ఈనెల 4వ తేదిన పాంషావలి ఒక ఫ్యాక్టరీలో తిరుగుతుండగా కుక్కకాటుకు గురయ్యాడు.దీంతో చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా కోలుకోలేక మృతి చెందినట్లు తెలిపారు.రంజాన్ పండుగ రోజునే పాంషావలి మృతి చెందడంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదం నెలకొంది.మృతుడికి భార్య,కుమారుడు,కుమార్తె ఉన్నారు.వైకాపా సీనియర్ నాయకుడు బాబుల్‌రెడ్డి పాంషావలి భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. కౌన్సిలర్ రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించారు.

## ఆలయానికి చేరుకున్న శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ధ్వజస్తంభం



**బేతంచెర్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయ జీర్ణోద్దారణలో భాగంగా ధ్వజస్తంభం కోసం గుంటూరు జిల్లా చెరుకుపల్లె నుంచి తరలించిన కర్ర మంగళవాయిద్యాల మధ్య శనివారం స్వామివారి ఆలయానికి చేరుకుంది.ఓర్వకల్లు మండలం కొంతలపాడుకు చెందిన మద్దయ్య అనే దాత ధ్వజస్తంభాన్ని చేయించడానికి ముందుకు రావడంతో 57అడుగుల పొడవైన టేకు కర్రను కొనుగోలు చేయడం జరిగిందని ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు.ధ్వజస్తంభ కర్ర బేతంచెర్లకు చేరుకోగానే వేదపండితులు జ్వాల చక్రవర్తి,ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామచంద్రుడులతోపాటు నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,వైకాపా నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, హిందు సంస్థల ప్రతినిధులు చంద్రమౌళీశ్వరరెడ్డి, నాగమోహన్‌లతోపాటు పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మంగళవాయిద్యాల మధ్య స్వామివారి ఆలయానికి ధ్వజస్తంభ కర్రను తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి భక్తులు,గ్రామ ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీని వీడి వైసీపీలోకి చేరిక



**బనగానపల్లె,ఏప్రిల్22,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు అవుకు మండలం మంగంపేట తండా గ్రామానికి చెందిన 15 గిరిజన కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో శనివారం చేరారు.మంగంపేట తండా గ్రామానికి చెందిన పితావత్ గోవిందు, పితావత్ మల్లినాయక్,పితావత్ రవినాయక్,బుర్రా వెంకటరమణ నాయక్, శ్రీరామ్‌నాయక్,వెంకటేష్ నాయక్,శంకర్‌నాయక్,రామ్‌లా నాయక్,కిట్టు నాయక్,తులసి నాయక్‌లకు వైఎస్సార్‌సీపీ కండువా కప్పి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ఎమ్మెల్యే తనయుడు,వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి వైఎస్సార్‌సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మరియు పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడంతో వాటికి ఆకర్షితులై వారు టీడీపీని వీడి వైసీపీలో చేరడం జరిగిందన్నారు.అంతేకాకుండా గిరిజన గ్రామాలలో గిరిజనులకు ప్రభుత్వ భూముల పట్టాలు ఇప్పించి వారు సాగు చేసుకునేటట్లు చేసిన ఘనత తమకే దక్కిందన్నారు.నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని,అలాంటి నాయకుడిని మళ్లీ 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.కాబట్టి ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మంగంపేట తండా వైసీపీ నాయకులు మద్దిలేటి నాయక్,తిరుపాల్ నాయక్, పరుశురామ్ నాయక్,బీజా నాయక్,బాలుస్వామి నాయక్,బీజా మద్దిలేటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్



**బనగానపల్లెరూరల్,ఏప్రిల్22,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరికి బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలను శనివారం తెలియజేశారు.పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు నెలరోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు చేశారన్నారు.శుక్రవారం సాయంకాలం నెలవంక దర్శనమివ్వడంతో శనివారం రంజాన్ పండుగను ఎంతో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగానే ఉదయం ఈద్గాల వద్ద భక్తిశ్రద్దలతో ప్రార్ధనలు చేసిన అనంతరం ముస్లిం సోదరులు బీసీ రాజారెడ్డి స్వగృహం నందు ఆయనను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇందుకు బీసీ రాజారెడ్డి ప్రతిఒక్కరిని పేరు పేరునా పిలుస్తూ వారిని ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ వారికి,వారి కుటుంబ సభ్యులందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా ముస్లిం సోదరులు బీసీ రాజారెడ్డితో సెల్ఫీలు,ఫోటోలు దిగుతూ వారి వారి అభిమానాన్ని చాటుకున్నారు.ఇందులో భాగంగా ముస్లిం సోదరులు బీసీ రాజారెడ్డికి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, వార్డుమెంబర్లు టిప్‌టాప్ కలాం,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,కూరగాయల మహబూబ్ బాషా(కేఎం),జహీర్,టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖాసీంబాబు తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి,ఏప్రిల్22,ప్రభాతవార్త :** రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు,సోదరీమణులందరికి వారి కుటుంబసభ్యులకు పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ఈద్‌ముబారక్(శుభాకాంక్షలు) తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి ప్రభాతవార్తతో శనివారం ఫోన్‌లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం ముస్లిం సోదరుల మేలుకై అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.ముస్లిం సోదరుల కుటుంబాలకు జగనన్న అండగా ఉన్నారన్నారు.మైనారిటీలకు పలు సంక్షేమపథకాలు అమలు చేస్తున్నారన్నారు.ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి బొమ్మన సరళారవిరెడ్డి,మండల కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి, బ్రహ్మగుండం చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,సచివాలయం,గృహసారథుల మండల కన్వీనర్ సమీర్‌కుమార్‌రెడ్డి,వెల్దుర్తి గ్రామ సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,వైకాపా నాయకులు వెంకటనాయుడు,మైనారిటీ నాయకులు జి.యస్.ఆరిఫ్ ఉన్నారు.

## అకాలవర్షం - రైతులకు అపార నష్టం



**బండిఆత్మకూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రెక్కలు ముక్కలు చేసుకొని ఎన్నో ఆశలతో అరుగాలం కష్టపడి పండించిన పంటలపై వరుణదేవుడు రైతుల ఆశలపై నీళ్లు చల్లారు. గత రాత్రి కురిసిన వర్షానికి మండలంలోని రామాపురం, శింగవరం, జిసి పాలెం, సంతజూటూరు, పెద్దదేవులాపురం, నారాయణపురం, సోమయాజులపల్లె గ్రామాల్లో అకాల వర్షానికి వేలాది ఎకరాల వరిపంట కిందపడి పూర్తిగా తడిసి ముద్దయింది. ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేలు పెట్టుబడి పెట్టి కోత దశలో వరిపంట దెబ్బతినడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వ అధికారులు వరిపంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## నంద్యాల విద్యార్థినికి రాజస్తాన్‌లో ఎన్ఐటి గోల్డ్‌మెడల్

**నంద్యాల విద్యా,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** పట్టణంలోని న్యాయవాది బాస్కర్‌రెడ్డి, రాణిల కుమార్తె అయిన మీనాక్షికి రాజస్థాన్ లో ఎన్ ఐటి గోల్డ్‌మెడల్ సాధించింది. రాజస్థాన్‌లోని జైపూర్ పట్టణంలోని మాళవ్య నేషనల్ ఇన్‌స్టూట్ ఆఫ్ టెక్నాలజి నందు ఎంటెక్ కంప్యూటర్ సైన్స్ చదువుతున్నది. 2022-23 సంవత్సరం ఫైనల్ ఇయర్‌లో అత్యధిక మార్కులు రావడంతో గోల్డ్‌మెడల్‌ను ప్రతిష్టాత్మక సంస్థ ప్రకటించింది. సంస్థలో 16 స్నాతకోత్సవంలో మెడల్ అందజేశారని విద్యార్థిని తండ్రి బాస్కర్‌రెడ్డి తెలిపారు.

## అధ్యాత్మికతయే అంతిమలక్ష్యంగా మనిషి తన జీవనాన్ని కొనసాగించాలి

-జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** అధ్యాత్మికతయే అంతిమ లక్ష్యంగా మనిషి తన జీవనాన్ని కొనసాగించినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటాడని జిల్లా ఎస్పీ కే రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని భీమవరం రోడ్డులోని ఈద్గాలో ఏర్పాటు చేసిన నమాజ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పాల్గొని ముస్లిం పెద్దలతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం ప్రజలతో కలిసి వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రార్ధనల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని సోదరభావంతో పండుగలు జరుపుకోవాలన్నారు. జిల్లాకు మంచిపేరు తీసుకువచ్చేలా మెలగాలని ఎల్లవేళల పోలీస్‌శాఖ అండగా ఉంటుందన్నారు. రంజాన్ మాసం ముస్లీం సోదరులకు ఎంతో పవిత్రమైందని అధ్యాత్మిక లక్ష్య సాధన కోసం ఇస్లాంలో కొన్ని ప్రాథమిక సూత్రాలు పొందుపరచబడ్డాయని ఆ సుత్రాలు పాటిస్తు ఐదు పూటల నమాజ్ చేస్తు అల్లా పట్ల విశ్వాసం కలిగివుంటారని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ప్రతి వ్యక్తి తాను సంపాదించిన ఆదాయంలో కొంత భాగం పేదలకు పంపిణి చేస్తారని ఈ ప్రాథమిక సుత్రాన్ని ప్రతిముస్లీం పాటిస్తారన్నారు. లక్ష్యసాధన అనేది ఓ నిరంతర ప్రక్రియ అని దీనికి హద్దులు ఉండవని, ప్రాణమునంతవరకు సాధ్యమైనంతవరకు ప్రతి ఒక్క ముస్లీం సోదరులు అల్లా కోసం జీవిస్తు శాంతియుత జీవనం గడుపుతారని ఎస్పీ తెలిపారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో హైకోర్టు జడ్జి



**మంత్రాలయం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక హైకోర్టు జడ్జి జోషి కుటుంబ సమేతంగా శనివారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమటం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, పరిమళ ప్రసాదం,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

## రేపు పోలీస్ స్పందన తాతాల్కికంగా రద్దు

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఈనెల 24వ తేది సోమవరం నంద్యాల ఎస్పీ కార్యాలయంలో నిర్వహించే పోలీస్ స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దుచేసినట్లు జిల్లా ఎస్పీ కే రఘువీర్‌రెడ్డి శనివారం తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అర్జీదారులు ఈవిషయాన్ని గమనించి స్పందన కార్యక్రమానికి రావద్దని జిల్లా ప్రజలకు సూచించారు. పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం జరగకపోయినప్పటికి జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లలో, డిఎస్పీ కార్యాలయాల్లో స్పందన కార్యక్రమం జరుగుతున్నందున జిల్లా ప్రజలు సోమవారం తమ ఫిర్యాదులను పోలీస్‌స్టేషన్లలో, డిఎస్పీ కార్యాలయాల్లో అందించవచ్చని తెలిపారు. తిరిగి మే 1న సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో యధావిధిగా స్పందన కార్యక్రమం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## పాణ్యం నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు



**కల్లూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రంజాన్ పండుగను పురస్కరించుకొని శనివారం పాణ్యం నియోజకవర్గ ప్రజలకు, ముస్లీంలకు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్ 35వ వార్డులోని మసీదే హజరత్ మౌలానా యూసుఫ్ సాబ్ రహమతులా అలై మసీదులో నిర్వహించిన నమాజ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా లేనివిధంగా ఈ మసీదు నిర్మాణం చేపడుతుందని అలాగే రంజాన్ పండుగ అంటే హిందూ ముస్లీంలు భాయి భాయి కుల మతాలకు అతీతంగా చేసుకోవాలన్నారు. రంజాన్ పండుగ నమాజ్ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు 32వ వార్డు కార్పొరేటర్ అండ్ స్టాండింగ్ కమిటీ మెంబర్ సానా శ్రీనివాసులు, ముళ్ళ హుస్సేన్ బాష తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సొసైటీ ప్రెసిడెంట్ ప్రమాణస్వీకారోత్సవం



**డోన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** డోన్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్‌విండో సొసైటీ) నూతన అధ్యక్షులుగా వైకాపా పడమటి పల్లెల ముఖ్యనేత అయినటువంటి తిరుమల్‌రెడ్డిని ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో ఆయన ప్రమాణ స్వీకారోత్సవం శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బుగ్గన అభిమానులు, ప్రజాప్రతినిధుల మద్య అట్టహాస, ఆర్బాటంగా జరిగింది. ముందుగా పార్టీ కార్యాలయంనుంచి ర్యాలీగా కోట్లవారిపల్లె వరకు వచ్చి అక్కడ కూడలిలోవున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి అంజలి ఘటించిన అనంతరం సొసైటీ కార్యాలయ ఆవరణంలో ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. సొసైటీ సిఇఓ సుబ్బయ్య ప్రెసిడెంట్‌గా తిరుమల్‌రెడ్డిచేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఎపి మీట్ కార్పోరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు అద్యక్షతన జరిగిన సభలో ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, జడ్పీటిసి రాజ్‌కుమార్, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ మల్లెంపల్లి రామచంద్రుడు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కోట్రికె హరికిషన్, పార్టీ కన్వీనర్ కురుకుంద హరిప్రకాష్, బిసి సంఘం నంద్యాల జిల్లా కన్వీనర్ పోస్టు ప్రసాద్, వైకాపా సీనియర్ నాయకులు చిన్న.పూదెళ్ళ రామచంద్రారెడ్డి, ఆర్‌యి రాజవర్దన్, పార్టీ సోషియల్ మీడియా కన్వీనర్ టిఇ దినేష్‌గౌడ్ తదితర పార్టీ ముఖ్యనేతలు వేదికపై ప్రసంగించారు. అభివృద్ధిని మంత్రి బుగ్గన రాజారెడ్డి డోన్ నియోజకవర్గంకు పరిచయం చేసారన్నారు. నిస్వార్థంగా ప్రజల బాగుకోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఇన్ని దశాబ్దాల తర్వాత బుగ్గన రూపంలో డోన్ ప్రజలకు దొరకడం నిజంగా అధృష్టమన్నారు. ఆయన చేసిన అభివృద్ధికి ప్రతిఫలంగా మనమిచ్చేది ఓటురూపంలో ఆయనకు మద్దతు పలకడమేనన్నారు. వచ్చే ఎన్నికల్లో సైతం బుగ్గనను గెలిపించి మళ్ళీ మంత్రిని చేద్దామని పార్టీ నేతలు పిలుపునిచ్చారు.

**కష్టపడ్డందుకే తిరుమల్‌కు పదవి:** డోన్ మండలంలోని పడమటి పల్లెల్లో తిరుమల్‌రెడ్డి వైకాపా పార్టీ ఆవిర్భావంనుంచి ఎంతో కష్టపడ్డారని కష్టపడ్డవారికి పార్టీ తప్పనిసరిగా తగు గుర్తింపును ఇస్తుందనడానికి తిరుమల్‌రెడ్డిని వరించిన సొసైటీ పదవియే నిదర్శనమని నేతలు కొనియాడారు. ఇదేవిదంగా ప్రతిఒక్కరిని మంత్రి బుగ్గనతోపటు, పార్టీ అధిష్టానం సైతం గుర్తిచ్ఛుకుంటుందని ఎవరికి ఏ సమయంలో కలసివస్తుందో అప్పుడే అది జరుగుతుందన్నారు. అన్ని సమాజాఇకవర్గాలకు ప్రాదాన్యతనిచ్చిన ఏకైక పార్టీ వైకాపాయని అన్నారు.

**ఘన సత్కారం:** తిరుమల్‌రెడ్డిని పార్టీ నేతలు, మిత్రులు, అభిమానులు నిలువెత్తు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారిలో బలిజ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పటేట్, బొంచెర్వుపల్లి రమణ, కురుకుంద హరిప్రకాష్, తిరుమల్ డిగ్రీకాలేజీ క్లాస్‌మేట్స్ బృందం నాయకులు రాజా సురేష్, వైకాపా సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, కమలాపురం శివరామిరెడ్డి, బుగ్గన జయచంద్రారెడ్డి, చిరంజీవి, గుమ్మకొండ హనుమప్ప తదితరులు పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు మల్యాల శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దారా హరినాథరెడ్డి, రైల్వే నాగేంద్ర, దొరపల్లి చిరంజీవి, కొండపేట మహేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ అకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**నంద్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి శనివారం సాయంత్రం అకస్మికంగా తనిఖీచేశారు.పోలీస్‌స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, కేసుల దర్యాప్తు, క్రైం రికార్డులు, సీజ్ చేసిన వాహనాలు, లాకప్ గదులను కంప్యూటర్ గదిని తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిఐ నరసింహులుకు ఎస్పీ పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలో మట్కా, గ్యాంబ్లింగ్‌పై నిఘా పెంచి అరికట్టెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్రైం నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నైట్ బీట్స్ పెంచి స్టేషన్ పరిధిలో జరిగే దొంగతనాలపై ప్రత్యేక దృష్టిపెట్టి నియంత్రణ చర్యలు తీసుకోవాలని అదేశించారు. నాటుసారా తయారీ, అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తులకు పోలీస్‌సిబ్బంది సహకరించినట్లయితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చే ఫిర్యాదుదారులతో పోలీస్‌సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని స్పందనలో వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం చూపకుండా చట్టపరమైన సమస్యలను పరిష్కరించాలని అదేశించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి సిఐ దస్తగిరి బాబు, ఎస్పీ సిసి నాగరాజు, మూడవ పట్టణ సిఐ నరసింహులు పాల్గొన్నారు.

## ముస్లీం ప్రజానీకంపై అల్లాదీవెనలు ఎల్లవేళలా ఉండాలి

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** 30 రోజుల కఠిన ఉపవాసదీక్షలు చేపట్టి తాను సంపాదించిన సంపాదనలో కొంత భాగాన్ని జకాత్ రూపంలో దానం చేస్తు ఆదర్శంగా నిలుస్తున్న ముస్లీం ప్రజానీకంపై అల్లా దీవెనలు ఎల్లవేళలా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ భూమా బ్రహ్మనందరెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని భీమవరం రోడ్డులోని ఈద్గాలో ముస్లీం సోదరులతో కలిసి భూమా బ్రహ్మనందరెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా భూమా మాట్లాడుతూ సమస్త మానవాళి సుఖశాంతుల కోసం నిర్వహించే ప్రార్థనల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని భూమా పేర్కొన్నారు. భూమాతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## అడుగడుగునా నారా లోకేష్‌కు నీరాజనం

**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రాష్ట్ర వైసీపీ ప్రభుత్వ అరాచకాలను తెలుగుదేశం పార్టీ నాయకులపై జరుగుతున్న దాడులను నిరసిస్తు శనివారం కర్నూలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర, ఎస్సీసెల్ అధ్యక్షులు జేమ్స్ రాజు బాలవెంకటేశ్వర్‌రెడ్డి మహేష్‌గౌడ్, గున్నామార్క్, రామాంజనేయులు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు జిల్లాలో ప్రజలు నీరాజనం పడుతున్నారని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో లోకేష్ పాదయాత్ర ప్రవేశించి దాదాపు 15 రోజులు అవుతుందని గ్రామాల్లో, పట్టణాల్లో కనిపించే దృశ్యాలు గుర్తుచేసుకుంటూ అన్ని రకాల వర్గాల వారు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వారు వ్యాపారస్థులు ఉద్యోగులు, ముఖ్యంగా యువత మహిళా వృద్దులు అన్ని వర్గాల వారు కూడ తమ యొక్క కష్టాలను ఈప్రభుత్వంలో జరిగిన దాడుల గురించి ఏకరవు పెడుతూ నారా లోకేష్‌కు వివరించారు. ముఖ్యంగా రాయలసీమలో తాగు, సాగునీటికి చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నారా లోకేష్ దృష్టికి తేగా, పార్టీ అధికారంలోకి రాగానే పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి తాగు, సాగునీటిని అందిస్తామని హామిఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి సర్వనాశం చేశారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం ముఖ్యమంత్రిగా తిరిగి చంద్రబాబునాయుడు చేసుకోవడం తధ్యమన్నారు.

## శ్రీ మద్దిలేటిస్వామి ఆలయానికి రూ.7.13లక్షల ఆదాయం

**బేతంచెర్ల,ఏప్రిల్22,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం రూ.7,13,433ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు.తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్ని సందడిగా మారింది.వివిధ సేవా టిక్కెట్లు,అభిషేకాలు,వసతి గృహాల అద్దెలతోపాటు విరాళాల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు ఈవో,చైర్మన్‌లు తెలిపారు.ఇందులో డోన్‌కు చెందిన గోపాల్‌రెడ్డి,శకుంతలమ్మ దంపతులు స్వామివారి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.1,00,116లు విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు.స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కోవిడ్-19 నిబంధనలు పాటించాలని ఈవో పాండురంగారెడ్డి తెలిపారు.